# కరవు

## దర్శిప్రాంతం కరవు

ఎండలు రోహిణికార్తెలోవలె తీక్షణముగా నున్నవి. పడమటిగాలి ఎక్కువగా చెలరేగింది. సుమారు రెండుమాసములక్రిందట కొద్దిగా వర్షము కురిసి కొద్దిగా పదనుయిచ్చినందున ఒకటి రెండు రోజులు పొలములో పైర్లువేశారు. కాని గాడ్పులకు ఆమొలకలుకూడా చచ్చిపోయినవి. వర్షములు లేనందున బావులలోనీరుకూడా అయిపోయినవి. బావులక్రింద జలాధారముతో వేసిన సజ్జపైరు వగైరాలు ఎండిపోతున్నవి. గతసంవత్సరం ఆశ్వీజ కార్తీకమాసాల్లో ఎక్కువవర్షములు కురిసినందున ఈప్రాంతములలో ముఖ్యపైరైన రాగిపైరు రూపాయకు రెండు అణాలుకూడా ఫలించలేదు. అందుచేత ఈతాలూకాలో కరవు ప్రత్యక్షమై ప్రజలు చాలాబాధ పడుతున్నది దీనికితోడు అగ్నిప్రమాదాలు. మాగ్రామమునకనతి దూరములోనుండు కాశీపురంలో సుమారు 10 రోజులక్రితం 7,8 ఇండ్లు పరశురామప్రీతి ఐనవి.

—మా విలేఖరి.

★

## చికాకోలులో క్షామం

క్షామపరిస్థితు లేర్పడ్డవి. నారుపోతలు ఆగినవి. నాగావళి, వంశధార నదులు ఎండిపోయినవి. ఇట్లేవుంటే చాలా అపాయపరిస్థితు లేర్పడగలవి.

★

## ఆంధ్రజిల్లాలలో కరువు

### ప్రభుత్వ ప్రకటన

దత్తమండలములలో క్షామంగూర్చి వివరములును, బళ్లారిజిల్లాలో యమిగనూరు గ్రామమునందొక స్త్రీ తిండిలేక చనిపోయిందనియు పత్రికలలో బడిన విషయములను ప్రభుత్వంవారు గమనించిరి.

బళ్లారి కలెక్టరు విచారణచేసి తెలిపిన దానిబట్టి, ఆ చనిపోయిన స్త్రీ తిండిలేక చావలేదనియు, మలేరియావలన చనిపోయిందనియు తెలియుచున్నది. బోయ అక్కమ్మ అను 60 సం॥ల వృద్ధురాలు వాలుగొండ్లనుండి మలేరియాతో బాధపడుచు, తనగ్రామం నందవరం నుండి 10 మైళ్ళ దూరంలోనున్న కూరుకునిమాడ కాశీపతికను బయలుదేరెను. ఆరుమైళ్లదూరాన యమిగనూరు చేరుసరికి చలిగాలిలో నడచినందున జ్వరం కలిగింది. ఒకమఠంలో బసచేసి ఎవరేమి యిచ్చినను తిననిరాకరించి, మలేరియా జ్వరంవలన చనిపోయినది.

వారంవారం ప్రభుత్వంవారికి వస్తున్న నివేదికలబట్టి దత్తమండలములలో వానలులేక, నిరుటికన్న పరిస్థితులు అధ్వాన్నముగ నున్నవని తెలియుచున్నది. బళ్లారి, అనంతపురం, కడప, కర్నూలు, గుంటూరు జిల్లాలనుండి ప్రత్యేకనివేదికలు కోరబడినవి. పుంగనూరు తాలూకాలో కొలది వర్షములువచ్చి వ్యవసాయపు పనులు కొనసాగుచున్నవని చిత్తూరుకలెక్టరు తెలియజేసెను.

కరవుచట్టం 33 ఎ. సెక్షన్ ప్రకారము అవసరమగుచోట్ల పబ్లికువర్క్సు ప్రారంభించి పనులు కల్పించవలెనని జిల్లాబోర్డు అధ్యక్షులతో సంప్రదించి యీ పనులు చేయించవలెననియు జిల్లా కలెక్టరులు హెచ్చరింపబడిరి.

★

## దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి విజ్ఞాపన

నేను మరికొందరు ప్రచారకులు జూలై ఆగష్టు నెలలో కృష్ణాడెల్టా ప్రాంత్యాలలో సంచారము చేసితిమి. చాలాప్రదేశము చల్లనేలేదు. చల్లినది ఎండిపోతూంది. పశువులకు గడ్డిలేదు. తాగుటకు నీరు లభ్యమగుటలేదు.

గురిజాల సమీపంలో క్షామపరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నవి. నీరుదొరుకుటలేదు. పశువుల బాధ దుర్భరముగనున్నది. అడవులలోకి పశువులను బహుకొద్దిగా పంపుచున్నారట. ధరలు విపరీతముగా పెరిగినవి. కూలి జీవనాధారముగా బ్రతుకువారలగతి దుర్భరముగనున్నది. లూటీలు కూడా అక్కడక్కడ వినబడుచున్నది.

గవర్నమెంటు క్షామనివారణపనులు వెంటనే ప్రారంభించాలి. ఒంగోలు, బాపట్ల తాలూకాలనుండి వచ్చు రిపోర్టులు భయంకరముగ నున్నవి. టెస్టు వర్కు పనులు చాలవు. క్షామఫండునుండి గవర్నమెంటువారు పనులు కల్పించవలెను. ఈ తాలూకాలవారు చేనేతపరిశ్రమ కలవారు చెడినవారు. ఈపనివారికి వెంటనే కల్పించాలి.

★

## క్షామవిచారణ సంఘం

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం వారిచే నియమించబడిన క్షామ నివారణోప సంఘమువారు శ్రీ భారతీదేవిగారి అధ్యక్షతను 24 తేదినుండి అనంతపురంజిల్లాలో తిరిగి విచారించుచున్నారు. అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం తాలూకాలలో పర్యటనంచేసిరి. ధర్మవరం, తలుపుల, పురిణి, హిందూపురం, అనంతపురం మున్నగుచోట్ల జరిగిన సభలలో శ్రీ భారతీదేవిగారును, శాలీరెడ్డి, గొట్టిపాటి సుబ్బరాయులుగారును ఉపన్యసించిరి.

అన్నిప్రాంతాలలో పైర్లు యింకా పెట్టలేదు. మిడిఎండలు కాస్తున్నవి. పశుగ్రాసంలేదు. పశుసంపద నశించిపోయింది. పాటకజనానికి కూలినాలీకూడాలేదు. అనంతపురం, హిందూపురం మున్నగుచోట్ల గత నెలాఖరున కొద్దివర్షాలు కురిసినవి. అందువల్ల బావులక్రిందపెట్టి రాగి వగైరాలు కళ్లాలో తడిసి చెడిపోయింది.

### బళ్లారి

పై ఉపసంఘంవారు 2 తేదినుండి బళ్లారిజిల్లా ఎమ్మిగనూరు, ఆదవాని, నందవరం ప్రాంతం విచారణసలిపి తర్వాత కర్నూలుప్రాంతం వెళ్లుతారట.

—ఓ. వి.

విక్రయం ★

ఇండ్ల నివాసస్థలం

పొగతోటలో శేషంవారి ఇంటికి వెనుక 80 అంకణముల ప్లాటు విక్రయించబడును.

వివరములకు:—

నేషనల్ స్టుడియో,
సుబేదారు పేటరోడ్డు, నెల్లూరు.




బుకింగ్ వివరాలకు : సరస్వతీ టాకీస్ లిమిటెడ్, బెజవాడ.

[బ్రాంచి:- గాంధీనగర్, బెంగుళూరు సిటీ]




## హైస్కూలు దుస్థితి

నంబి నారాయణశెట్టిగారు - కాదు బి. ఎ. నారాయణశెట్టిగారు ఏపవిత్ర సంకల్పంతో ఈ హైస్కూలును స్థాపించాడో గాని ఆనాటినుంచి ఈనాటిదాకా ఆసంకల్పప్రభావంతో సెఅమోఘంగా నెరవేరింది. ఈనాటికి ఈసంస్థలో కొన్నిదుష్ట పురుగులు ప్రవేసించి వేళ్లుకొగ్గొట్టడానికి ప్రయత్నించడంవల్ల ఈస్కూలు చెడిపొయ్యే పరిస్థితికి వచ్చింది.

హైస్కూలు తెరచి 3 మాసాలు కావస్తున్నా యీనాటికీ చక్కగా పాఠాలులేవని విద్యార్థులు ఘోరున ఏడుస్తున్నారు. తన క్రిందిటీచర్లను అదుపాజ్ఞల్లో పెట్టడానికి గుండెలేక కాబోలు హెడ్‌మాస్టరు శ్రీరవనుసుబ్బారావుగారు సెలవు పెట్టిఉచ్చులు తెంచుకునివెళ్లాడు. టీచర్లబంధువర్గం హైస్కూలు కమిటీలో సభ్యులుగావుండడము, కొందరుటీచర్లు మునిసిపల్ సభ్యులుగా వుండడము, ఆపార్టీ మునిసిపల్ చేర్మనే ఈ హైస్కూలు కమిటీకి అధ్యక్షుడుగా వుండడంవల్ల హెడ్‌మాస్టరు ఎవర్నిఏమన్నా తన ఉద్యోగానికే ముప్పు వచ్చే పరిస్థితులు ఏర్పడతవి. అందువల్ల హెడ్‌మాస్టరు మొహం తప్పించాడని ఊహించవలసియుంది.

6వ ఫారం టీచరు ఆసమర్థతని విద్యార్థులే తిరగబడి సమ్మెచేసి మార్పించుకొన్నారు. అట్లే మరొక యంబ్రంబ్మతో ఏక్వలేక 4వ ఫారం విద్యార్థులుకూడా సమ్మెచేస్తే వారికి ముడ్డిమీద వాతలెగిరినవి. తెలివితక్కువ వారిని టీచర్లుగా వేయడం, విద్యార్థులు కవక్కున్న తిర్యాతికూడా వారిని మార్చకపోవడం పైవారి అసమర్థతకు, చేతగానితనానికి నిదర్శనం. ఈస్కూలు గోడలనుకూర్చి టవునంతా అట్టుడికినట్లుడికి పోతున్నది. నగరజ్యోతిలో కూడా (తిప్పరాజువారి సత్రం గోడమీద) హైస్కూలు తిక్కబోగాతమంతా చిత్రించబడి వేవకువేలు జనం చదివించి నవ్విపోతున్నారు.

ఫండుఆఫీసును ఉన్నతస్థితికితెచ్చిన నేగూరువారు ఇక్కడ టీచరుగావుండడం, వారే మున్సిపల్ సభ్యులుగావుండడం, వారి అందరికి స్నేహితుడైన మున్సిపల్ అధ్యక్షుడే ఈకమిటీకి ప్రెసిడెంటుకావడం, ఈటీచరు స్వంతఅన్నగారే ఈకమిటీలో సభ్యుడుగావడం, టవున్ సొసైటీ ఫండుఆఫీసు లెవలుకు తెచ్చిన కాకటూరువారే ఇక్కడ టీచరేగాడు ఖర్మంచాలక హెడ్‌మాస్టరుకూడా కావడం, వారి బంధుమిత్రవర్గం స్కూలు కమిటీసభ్యులు కావడం నావుంటే దొపడు తప్పకేస్తే ఎవడు దండించడానికి గుండెలున్నవో చెప్పండి!

అసలు యీస్కూలు టీచర్లుగా వుండేవారు టవున్‌లో ఇతర వ్యవహారాల్లో ప్రవేశించడం తప్పుఅని టవునంతా అభిప్రాయపడివుంది. కాని తప్పించేమార్గం?

ఎట్లయితేనేం "నీచేతను నాచేతను"అన్నట్లు నలుగురుచేరి ఈహైస్కూలును గబ్బుబట్టించారు.

భూమీ, బుట్ట - పూసా, బుట్ట తెగనమ్మి పిల్లలను చదివించే విద్యార్థుల తలిదండ్రులారా! మీరైనా మేల్కొని సభలుచేసి తగినఆందోళన చేస్తేనేగాని లాభంలేదు.

★

## ఫస్టుగ్రేడు కాలేజి

నిన్న సాహితీసమితికి అధ్యక్షత వహించిన శ్రీమంతులు తిక్కవరపు రామరెడ్డిగారు కాలేజిని ఫస్టుగ్రేడ్ చేయించడానికికమిటీవారు కృషిచేయమని ప్రబోధించారు. కమిటీవారు తమ తమ వర్గాలకు ఉద్యోగాలిస్తారుగాని ఫస్టుగ్రేడ్‌కు కృషిచేస్తారా; ఫస్టుగ్రేడ్‌కు రేకుంబేచాలు.

వదాన్య శేఖరులగు శ్రీ రామిరెడ్డిగారూ! తామేపూనుకొంటే ఈకార్యం కాకుండాపోదు వెంకటగిరి మహారాజావారే చేయని-కాదు చేయజాలని-కాదు చేయనిచ్చగించని ఈకార్యం తమరే నిర్వహించారంటే రెడ్లప్రతిభ మరొకమాటు భూనభోంతరాళాల్లో ప్రజ్వరిల్లుతుంది.

★

## న్యూ కోమలవిలాస్

కోమలవిలాస్, కేరళవిలాస్, ఇత్యాది హోటల్సుధర్మకర్త అయిన నారాయణ నాయుడుగారు ట్రంకురోడ్డులో ఒక నవ్యమందిరభవనము నందు న్యూ కోమలవిలాస్ అనే బోర్డింగ్, లాడ్జింగ్ భవనాన్ని స్థాపించాడు. దీన్ని జిల్లాకలెక్టరు కరంతుల్లా సాహెబ్ గారు ఓపన్ చేశారు. వీరు కలెక్టరు ద్వారా యుద్ధనిధికి సమర్పించిన వెండి కరండం అక్కడే వేలంవేయగా కాంగ్రెసు భక్తుడని పేర్గాంచిన కడియాల నారాయణస్వామిగారు రు 90 లకు కొని ఆ మొత్తాన్ని గాంధిగార్ని పూజించిన పవిత్రహస్తంతోనే యుద్ధనిధిని గూడా పూజించి చరితార్థుడైనాడు.

దీన్ని మా చరిత్రకారుడు యీలా వ్యాఖ్యానిస్తున్నాడు:—

హోటలు ప్రొప్రయిటరు శూద్రనాయుడు; వస్తువులేమో యీనాదులసాయంతో బ్రాహ్మలచే తయారుచేయబడేవి; హోటలు ఓపన్‌చేసింది మహమ్మదీయోత్తముడు. హిందూసవారేమలారా! మీరంతావెళ్లి యథోచితం మెక్కిరాండయ్యా అప్పుబెట్టకుండా. —విమర్శకుడు.

## నీటిలో నిప్పు

పుట్టించగల నెరజాణలున్నారు లోకంలో. వారికి అసందర్భములయిన కోరికలు పుట్టుకొస్తావుంటాయి. అవి యుక్తములా కావా అనే యోచన ఆ మూర్తులకు ఉండటం అసంభవమే.

వారి చేష్టవంతా వివిరీతాగింది. దుర్భర కోరికలు నెరవేర్చుకుంటునే చూస్తాము. కాని, వాటి పరిణతిని గురించి పట్టించుకూడ తెలవరు.

ఇటువంటి నిష్వాసు దుష్టవ్యాపాలకు గురి ఐన దుగర్భ్యపంతులు ప్రకాశ్, కమలలు, తరిరాలే రెండు కాని, ఆత్మలు ఒక్కటే అని మెలగుతున్న ఆ ఆలుమగల మధ్యని ఆరని చిచ్చుపెట్టింది అసనూయ. బుసకొట్టింది. కాటు వేసింది. విషం గక్కింది. విడదీసింది.

పురాణకాలపు వ్యక్తుల్లాగనే ఆ పుణ్య దంపతులు కూడా పడరాని యిడుములు పడ్డారు. వారికష్టపరంపరలతో లోకానికో గొప్పపాఠం నేర్పారు. మనసులు చెదిరితేనేం, చివరకు మంగళములే సమకూడినయి. ఈ చిత్రసంఘటనలను ఉన్నవి ఉన్నట్టుగ ప్రదర్శించే ఉత్తమ చిత్రమే — సారథి రామబ్రహ్మంగారు డైరెక్టుచేసిన కస్తూరిఫిల్ముస్ 'అపవాదు.'




*Sole Distributors:*
FAMOUS TALKIES,
NELLORE.

*Distributors for Mysore State:*
SWARNA FILMS,
NELLORE.

# రైతులోకం

## ఆంధ్రరాష్ట్రములో 70,000 రైతుసంఘ సభ్యులు.

ఈసంవత్సరం ఆంధ్రజిల్లాలో 69255 రైతు సంఘసభ్యు॥ చేరారు. ప్రభుత్వనిర్బంధం ఎక్కువై అనేకమంది రైతుసేవకులు కారాగారాలలో యున్నప్పటికి ఆర్థికయిబ్బందులు రైతుల వంగదీయుచున్నప్పటికి, రైతుసంఘాలు చేస్తున్న నిరంతరసేవ, ప్రచారంవల్ల రైతులు, కూలీలలో సంఘాభిమానం, ప్రేమ, ఉత్సాహం యెక్కువై యుండెనని యీ సభ్యత్వం ఋజువు చేయుచున్నది. ఇందుకు రాష్ట్రసంఘ అధ్యక్షులు, కార్యదర్శులు, శ్రీమతి భారతీదేవి రంగా గారు, చేగిరెడ్డి బాలిరెడ్డిగార్ల ప్రచారం ప్రత్యేకంగా తోడ్పడిందని చెప్పకతప్పదు. భారతదేశములో సభ్యత్వము చేర్పించటములో ఆంధ్రదేశమే మిన్న యనిపించుకొన్నది.

రైతుసభ్యత్వ వివరాలు:—

| | | |
|---|---|---|
| విశాఖ | జిల్లా | 18000 |
| కర్నూలు | ,, | 15200 |
| కృష్ణా | ,, | 6809 |
| గుంటూరు | ,, | 6906 |
| చిత్తూరు | ,, | 10000 |
| నెల్లూరు | ,, | 1420 |
| బళ్లారి | ,, | 1624 |
| కడప | ,, | 3000 |
| అనంతపురం | ,, | 5283 |
| | | 69255 |

★

## నెల్లూరుజిల్లా రైతుసంఘ ఎన్నికలు

ఈక్రింద ఉదహరించిన తేదులప్రకారం ఎన్నికలు జరుగును. గాన ఆయా నియోజకవర్గమునకు నిలువదలచిన అభ్యర్థులు యిక్రింది చిరునామాకు తే 6-9-41 ది సా॥ 5 గం॥ల లోపల రు 0-4-0 రుసుముతో అభ్యర్థి నామినేషన్ ఫారములు పోస్టుద్వారాగాని, స్వయంగాగాని ఇచ్చి రసీదు పొందవలెను. ఇతర వివరములు ఆఫీసుకు వ్రాసి తెలుసుకోవలెను.

| | |
|---|---|
| నామినేషన్ ఆఖరు తేది | తే 6-9-51 ది |
| పరిశీలన | ,, |
| ఉపసం-హరించుకొనుట | 7-9-41 |
| ఎన్నికలు | 10-9-41 |
| లెక్కించుట | 11-9-41 |
| వర్కింగుకమిటీ ఎన్నికలు | 16-9-41 |

## నెల్లూరుజి॥ రైతుమహాసభ

14 తేది కురిచేడులో

నెల్లూరుజిల్లా రైతుమహాసభ తే 14-9-41 ది కురిచేడులో జరుగును. ఈ సభకు ప్రారంభకులు: భారతీదేవిరంగాగారు, అధ్యక్షులు: దుగ్గిరాల ...ష్ణయ్యగారు, వతాకోత్సవము: చుండి ...గారు. ఎల్లరు విచ్చేసి మహాసభను జయప్రదము చేయవలసినది.

## అఖిలభారత కిసాన్ వారం

### ఉత్సవ కార్యప్రణాళిక

అఖిలభారతి కిసాన్‌సభవారు గత మూడు సంవత్సరములనుంచి సెప్టెంబరు నెల మొదటివారం "కిసాన్ వారం" గా పాలిస్తున్నారు. కిసాన్ బహిరంగసభలు, ప్రత్యేక వర్గసభలు, ఉత్సవాలు, ఊరేగింపులు ఈవిధంగా వారమంతటా జరుపవలెనని హెచ్చరిక.

1. సెప్టెంబరు సోమవారం—కిసాన్ వారం (సాధారణ)
2. మంగళవారం జాతీయపోరాటవారం.
3. బుధవారం కార్మికవారం.
4. లక్ష్మివారం రాజకీయ ఖయిదీలవారం.
5. శుక్రవారం సోవియట్ వారం.
6. శనివారం కిసాన్ దుస్థితివారం.
7. ఆదివారం కిసాన్ సభావారం.




కేసరి కుటీరం లిమిటెడ్ - మద్రాసు



ప్రకాశ్: సదయహృదయుడు, స్నేహపాత్రుడు, సాత్విక సంపన్నుడు. ఇంతటి మెత్తనివానికి చెప్పుడుమాటలవల్ల చిత్తము వికలమైంది. ఆ చంచల హృదయంలో అగ్నిపర్వతం బద్దలయింది...అనుకూలదాంపత్యం శిథిలం కాజొచ్చింది. దీనంతకూ ... ఆ పలుగురూ వేసిన అపవాదే...

—కస్తూరివారి 'అపవాదు'లో కథానాయకుడు ప్రకాశరావు.

## సూళూరుపేటవార్తలు

### గ్రామోద్యోగులసంఘము

ఈసమావేశము గత 24 తేదిన సూళూరుపేటలో జరిగినది. పదిమంది సభ్యులను కార్యవర్గముగా ఎన్నుకొనిరి. ప్రతి కార్యవర్గ మెంబరును చరిసర గ్రామాదులలో మునసబు రు 1, కరణము రు 1, తలారి 0-8-0 వంతున చందా వసూలుచేయవలసినట్లును, గ్రామాధికార్లకువచ్చే నోటీసులు డుప్లికేట్లు పంపవలసినట్లు రాజా గారిని, కలెక్టరును కోరవలసినట్లును, పై కార్యవర్గసభ వచ్చే 24 తేది నాయుడుపేటలో జరుగవలసినట్లును తీర్మానించబడింది. —ఒ.వి.

### పంచాయితీ ప్రెసిడెంటు

మల్లయ్యకు బదులు తే 19 ది పాలెం వెంకరెడ్డినిగారిని యేకగ్రీవముగ యెన్నుకొనిరి.

—రామచంద్రారెడ్డి.

## నెల్లూరు వైద్యసోదరులకు

ఆయుర్వేద అధ్యాపక పరిషత్తు ఆవడి ఆరోగ్యాశ్రమమున సెప్టెంబరు 22 తేది ప్రారంభింతురు పలుప్రాంతములనుండి వైద్యవిద్యాంసులు, ఉపన్యాసకులుగా అరుదెంతురు. ఇచ్చట చేరగోరువారు 10 తేదిలోపల డాక్టరు లక్ష్మీపతిగారికి దరఖాస్తులు పంపుకోవలెను.

— వీటూరు శ్రీనివాసాచార్యులు

### వరగలిడాక్టరు

సైహాలేరి దరిద్రులకు మందులేదు మాకులేదు. ఆ శ్యా! కన్నని కైనబడతాడండి. రోగులు డాక్టరువద్దకు పోవడమే మానుకున్నారు. ఎందుకండీ ఈఅనుపత్రి?

—ఒకరు.




ఒకసారి "వెల్‌కమ్‌బీడీ" త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్టత మీకు తెలియగలదు—

150 సం॥లుగా ప్రఖ్యాతి చెందిన

**మదనమంజరి మాత్రలు**

ధాతుక్షీణత మలబద్ధకము, స్వప్న స్ఖలనము వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు కొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు 1 మదనమంజరిఫార్మసీ, చైనాబజారు, మదరాసు నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు. కావలి ఓరియంటల్ స్టోర్సు.

ఒక కప్పు టీతో



**నూతనోత్సాహము పొందుము**

★

'టీ' మేలయిన పానీయమని ప్రకటింపబడినది. నర్సూస్ టీ అన్ని పానీయములలో శ్రేష్ఠమయినది.

★

నర్సూవారి ప్యాకింగులలో మేలురకము వరకు కలదు. ప్యాకింగులు, వెలలు అతి సరసమయినవి.

**నర్సూస్ మాన్యుఫాక్చరింగ్ కో**

సేలం

దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.

ఉల్లాసమునిచ్చు ఉత్తమ పానీయము.

TGN 2

ఆంధ్ర దేశమంతా

# దేవత

సెప్టెంబరు 11 వ తేదీ విడుదల

బెజవాడ సరస్వతి పిక్చర్ పాలెస్

బందరు మినర్వా టాకీస్

రాజమండ్రి జయా టాకీస్

సికింద్రాబాద్ రాజేశ్వరి టాకీస్

ఏలూరు శ్రీ రామకృష్ణ టాకీస్


విశాఖపట్టణం పూర్ణా థియేటరు

విజయనగరం శ్రీ కృష్ణ సినిమా

కాకినాడ సినిమా మెజస్టిక్

గుంటూరు బాంబే టాకీస్

నెల్లూరు రాయల్ పిక్చర్ పాలెస్



వాహినీ వారి చిత్రము

10-వ వారం

మద్రాస్

పారగాన్‌లో

బెంగుళూరు 'సాగర్' లో 4-వ వారం


Printer, Publisher and Editor: N. V. Ramanaidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.